“నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై ఇలా ప్రమాణం చేసాను – “లా ఇలాహ ఇల్లల్లాహు, వ అన్న ముహమ్మదర్’రసూలుల్లాహ్” (అల్లాహ్ తప్ప వేరే నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, మరియు మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశ హరుడు); నమాజు స్థాపిస్తాను; జకాతు చెల్లిస్తాను; (పాలకుని) మాట వింటాను మరియు అనుసరిస్తాను; తోటి ప్రతి ముస్లింకు నిజాయితీగా సలహా ఇస్తాను - అని”

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : “నేను రసూలుల్లాహ్
సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై ఇలా ప్రమాణం చేసాను – “లా ఇలాహ ఇల్లల్లాహు, వ అన్న ముహమ్మదర్’రసూలుల్లాహ్” (అల్లాహ్ తప్ప వేరే నిజ ఆరాధ్యుడు ఎవరూ లేరు, మరియు
మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశ హరుడు); నమాజు స్థాపిస్తాను; జకాతు చెల్లిస్తాను; (పాలకుని) మాట వింటాను మరియు అనుసరిస్తాను; తోటి ప్రతి ముస్లింకు నిజాయితీగా సలహా ఇస్తాను - అని” [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు – ఖచ్చితంగా కట్టుబడి ఉండడానికి సంకల్పించుకుని 'ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై ఇలా ప్రమాణం చేసినాను' అని తెలియజేస్తున్నారు – తౌహీదునకు (కేవలం అల్లాహ్ మాత్రమే ఏకైక నిజ ఆరాధ్యుడు అనే విశ్వాసానికి – ఏకదైవారాధనకు) కట్టుబడి ఉంటానని; ప్రతిరోజూ రాత్రింబవళ్ళలలో విధిగా ఆచరించవలసిన నమాజులను, వాటి షరతులను, వాటి మూలస్థంభముల వంటి విషయాలను, వాటికి చెందిన ఫర్జ్ (తప్పనిసరి) మరియు సున్నత్ విషయాలను పాటిస్తూ ఆచరించుటకు కట్టుబడి ఉంటానని; అల్లాహ్ చే ఆదేశించబడిన - ఒక ఆర్ధిక పరమైన ఆరాధన అయిన – జకాతును చెల్లించుటకు కట్టుబడి ఉంటానని (ఇది సంపన్నులనుండి సేకరించబడి, అర్హులైన పేదలకు మరియు అక్కర గలవారికి పంచిపెట్ట బడుతుంది); పాలకునికి విధేయత చూపుతానని, మరియు ప్రతి ముస్లిం పట్ల నిజాయితీగా ఉంటానని, నా మాటల ద్వారా మరియు నా చేతల ద్వారా అతనికి మంచి జరిగేలా చూస్తాను అని, అతడి నుండి చెడును, కీడును దూరం చేస్తాను అని ప్రమాణం చేసాను.

http://www.sunnah.global/hadeeth/te/show/3512